# ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం, డిసెంబర్ 7, 2025 | పేజీలు: 10






# పల్లెలో ఎన్నికల కోలాహలం..

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్07( ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలో సర్పంచ్ ఎన్నికలకు పోటీ నువ్వా నేనా అన్నట్టు ఉంది.మండలంలో రెండో విడతలో జరిగే ఎన్నికల్లో భాగంగా శనివారం అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహారణ ముగియడంతో బరిలో నిలిచిన అభ్యర్థుల ప్రకటన, గుర్తులు కేటాయింపులు పూర్తి కావడంతో రెండో విడతకు ప్రచారపర్వం షురూ అయింది. ఊరూరా పంచాయితీ ఎన్నికల కోలాహలం నెలకొన్నది. అన్ని గ్రామాల్లు పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. పలువురు అభ్యర్థులు ముఖాముఖిగా తల పడు తున్నారు.ఎన్నికల అధికారులు కూడా ఆయా సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంతో కరపత్రాలు,వాల్ పోస్టర్లతో పనులు ప్రారంభించారు. మండలంలో దాదాపు అన్ని గ్రామాల్లో సర్పంచ్

-మిగతా 2లో..

### విజయం కోసం ఎవరి

# వ్యూహాలు వారివే

## అంతు చిక్కని ఓటరు నాడి



మోర్తాడ్ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి)

గ్రామ సర్పంచ్ గా విజయం సాధించేందుకు అభ్యర్థులు ఎవరి వ్యూహలలో వారే ప్రణాళికలు వేసుకుంటున్నారు. సమయం తక్కువే ఉండటంతో ఉదయం నుండి రాత్రి వరకు ప్రచారం చేసుకుంటూ ముందుకు కదులుతున్నారు. మండలాల్లోని ఆయా గ్రామాలలో ఈ సారి ఎక్కువగా బహుముఖ పోటీ యే వుంది వార్డు స్థానాలకు కూడ ఈ సారి ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇంకా ఉన్నప్పటికీని ప్రస్తుత ప్రచార పరిస్థితి బట్టి చూస్తే ఎవరు కూడ వెనుకడుగు వేసేట్టు కనిపించడం లేదని తెలుస్తుంది. ఏ అభ్యర్థులు ఎక్కడికి వెళ్లిన ప్రజలు వారికే మద్దతూ ఇస్తున్నట్లు కనిపిస్తున్నా అందరికి ఇదే పరిస్థితి ఎదురు అవుతుంది. గ్రామంలో వున్న ఓట్లు ఎన్ని ఎంత మంది పోటీలో వున్నారు, ఏ మేర పోలింగ్ జరుగవచ్చు, ఎన్ని ఓట్లు వస్తే గెలుపు వస్తుందనె అంశంలో అభ్యర్థులు అంచనాలు విశ్లేషకులకు కూడా ఆశ్చర్యం కలిగిస్తోంది. స్థానిక ఎన్నికలు కాబట్టి కనీసం 70 నుండి 80 శాతం వరకు పోలింగ్ జరిగితే ఆ లెక్కన ముప్పై శాతం ఓటు బ్యాంకును

-మిగతా 2లో..

# సర్పంచ్ అధికారాలు, విధులేంటో తెలుసా.?

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 8 (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల గ్రామాల్లో ఎన్నికల హడావుడి నెలకొంది అయితే.. సర్పంచ్ అధికారాలేంటి? నిర్వహించాల్సిన విధులు ఏంటని విషయాన్ని సర్పంచిగా బరిలో ఉన్న అభ్యర్థులకు తెలుసా? గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. రెండో విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఉదయం సాయంత్రం అనే తేడా లేకుండా పోటీలో ఉన్న అభ్యర్థులు వారి అనుచరులు వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పంచాయతీరాజ్

-మిగతా 2లో..



# పల్లెల్లో ఎన్నికల జోరు

ప్రచార హోరు పెరిగిన అభ్యర్థులు

రాజంపేట (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం భారీగా జోరందుకుంది. ఆటోలపై ఫ్లెక్సీలు కట్టి, పాటలతో,

-మిగతా 2లో..



## పల్లెలో ఎన్నికల

# కోలాహాలం..

స్థానానికి త్రిముఖ పోటీ,వార్డు సభ్యులకు ద్విముఖ పోటీ ఉన్నట్టు తెలుస్తుంది.సర్పంచ్ స్థానాలకు పోటీపడుతున్న అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. ఇందుకోసం గ్రామాల ప్రజలు తమవైపు ఆకర్షించేలా ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నారు.పంచాయతీ అభ్యర్థులు ఇటు సోషల్ మీడియాలో తమకు కేటాయించిన గుర్తులతో పాటు ఎన్నికల్లో తమను గెలిపిస్తే చేసే పనులు చిట్టాను చెక్కర్లు కొట్టిస్తూ ఓటర్లకు గాలం వేస్తున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసుకున్న వాట్సాప్ గ్రూపులను ఇందుకు వేదికగా మలుచుకొని ఆన్లైన్ ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. అభ్యర్థులు ఇంటింటికీ తిరుగుతూ నమూనా బ్యాలెట్ పత్రాలతో గుర్తులను ఓటర్లకు చూపిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి అభ్యర్థులు ఓట్లు అడుగుతున్నారు. ప్రచారానికి మరో వారం రోజుల సమయం ఉండడంతో ప్రతి ఓటరును కలిసి గుర్తులను చూపిస్తున్నారు. తమకే ఓటు వేయాలని ప్రాధేయపడుతున్నారు.

### గుర్తుల ప్రచారంపై స్పెషల్ ఫోకస్..

పంచాయతీ ఎన్నికల సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు తమకు కేటాయించిన గుర్తులను ప్రచారంలో స్పెషల్ ఫోకస్ చేయడంపై దృష్టి సారించారు.మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు ఉంగరం, కత్తెర,బ్యాట్,ఫుట్‌బాల్,లేడీ పర్సు,వార్డు అభ్యర్థులు గౌన్,గ్యాస్ స్టవ్,స్టూల్, తదితర గుర్తులను గుర్తుంచుకోవాలంటూ సర్పంచ్, వార్డు అభ్యర్థులు ప్రచారం మొదలు పెట్టారు. ఈ ప్రచారం అటు సోషల్ మీడియాలో,ఇటు ప్రచారంలో హీట్ పుట్టిస్తోంది. దీంతో మొత్తం మీద పల్లెలు పండగ వాతావరణంలాగా కనిపిస్తున్నాయి.

# పల్లెల్లో ఎన్నికల జోరు

సోషల్ మీడియా ద్వారా ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్న అభ్యర్థులు. "గ్రామాభివృద్ధికి ముందుంటాం%ొ% ప్రభుత్వ పథకాలు అందించి పేదలను ఆదుకుంటాం" అంటూ ఓటర్లకు హామీలు. తాగునీరు, విద్యుత్, పాఠశాలలు, రోడ్ల నిర్మాణం వంటి కీలక సమస్యల పరిష్కారంపై ప్రచారంలో వాగ్దానాలు. గ్రామాల్లో ఉన్న ఓటర్లను రప్పించేందుకు ట్రావెలింగ్ చార్జీలు కూడా చెల్లిస్తున్నట్లు సమాచారం. 18 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 4 నుంచి 11 మంది వరకు అభ్యర్థుల పోటీ. మొత్తం 355 వార్డులలో ప్రతి వార్డుకు 6 నుంచి 9 మంది వరకు వార్డు సభ్యుల అభ్యర్థులు బరిలో. నామినేషన్ ఉపసంహరణ, డిపాజిట్ పోతుందేమో అనే ఆందోళనలతో కొందరు అభ్యర్థులు ఆత్రుతగా ప్రచారం. రాజంపేట, పొందుర్తి, తలమడ్ల, శివాయుపల్లి, బసవన్నపల్లి, అరగొండ, కొండాపూర్ గుండారం ఎల్లారెడ్డిపల్లి సిద్దాపూర్ తదితర గ్రామాల్లో ప్రచార రథాల సందడి. ఎన్నికల హెూరు 11వ తేదీ ఫలితాలు వచ్చే వరకు మరింత వేడెక్కే అవకాశం.

# సర్పంచ్ అధికారాలు, విధులేంటో తెలుసా.?

చట్టం సర్పంచుల అధికారాలతో పాటు వారు నిర్వహించాల్సిన బాధ్యతలను స్పష్టంగా నిర్వచించింది. విధి నిర్వహణలో సర్పంచులకు విశేష అధికారాలు కట్టబెట్టింది. ఆ కారణంగా కోర్టులో కేసులు వేసేందుకు వీలు లేకుండా రక్షణ సైతం కల్పించింది.

### సర్పంచులు ఇవి చేయాల్సిందే

సామూహిక మరుగుదొడ్ల ఏర్పాటు, బావుల మరమ్మతులు, పూడికతీత, జనన మరణాల నమోదు. వ్యాధుల నివారణకు చర్యలు, స్మశాన వాటికల నిర్వహణ, అనాధ శవాల దహన సంస్కారాలు. పశువుల దొడ్ల ఏర్పాటు, ధర్మశాలలు, అతిథి గృహాల నిర్మాణం, నిర్వహణ. పంచాయతీ భవనాల నిర్మాణం, మరమ్మతులు, పంచాయతీ రోడ్లు, కలవాట్లు నిర్వహణ. మురుగు కాల్వల నిర్మాణం, మరమ్మతులు, వీధులు శుభ్రం చేయించడం, వీధి దీపాలు ఏర్పాటు, వాటి నిర్వహణ. గ్రామస్థాయి గ్రంథాలయాల ఏర్పాటు, వ్యవసాయ విధానాల మెరుగుపై ప్రచార కార్యక్రమాల నిర్వహణ. సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, జాతరలు నిర్వహణ. పకృతి వైపరీత్యాల్లో సహాయం కుల, మత విశ్వక్షణ లేకుండా జీవనం గడిపేలా గ్రామస్తులను ప్రోత్సహించడం.

### సర్పంచుల అధికారాలు ఇవే

ప్రజా ప్రయోజనాల దృశ్య గ్రామాల్లో ఏ పనైనా వెంటనే చేపట్టే అధికారం సర్పంచ్ లకూ ఉంటుంది. పంచాయతీల నిర్వహణ అధికారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి. పంచాయతీ దస్త్రాల పరిశీలన, తనిఖీ అధికారం, గ్రామ పరిధికి సంబంధించిన ఏ సమాచారైన తెప్పించుకోవచ్చు. ఈవో పంచాయతీ కార్యదర్శి తదితర సిబ్బంది కార్యకలాపాలపై సర్పంచ్ ఆజమాయిషి ఖాళీ అయిన ఉపసర్పంచ్ ఎన్నికలను నిర్వహించే బాధ్యత కూడా సర్పంచ్ కే ఉంటుంది. పంచాయతీ నిధుల ద్రా పారిశుద్ధ పనులు కేటాయింపు. మైనర్ పంచాయతీలో రూ 1 లక్ష మేజర్ పంచాయతీలో రు 2 లక్షలు విలువైన పనులకు పాలనపరమైన అనుమతులు మంజూరు చేయవచ్చు. ఇవే సర్పంచుల విధివిధానాలు కొందరి వాగ్దానాలు సర్పంచులు చేయలేని కూడా వాగ్దానాలు ఇస్తున్నారు. ఇచ్చిన వాగ్దానాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.

## విజయం కోసం ఎవరి

# వ్యూహాలు వారివే

సమకూర్చుకుంటే మిగతా ఓట్లతో గెలుపు తమదేనన్న దీమా కనిపిస్తుంది. ముఖ్యంగా మండల కేంద్రాలలో మేజర్ గ్రామ పంచాయతీలలో ఈ ప్రచార పరిస్థితి కనిపిస్తుంది. మోర్తాడ్ లో నలుగురు అభ్యర్థులు పోటీలో వున్నప్పటికిని ప్రధాన పోటీ ముగ్గురు మధ్యలోనె ఉంటుందని పరిస్థితిని గమనిస్తున్న విశ్లేషకులు అంటున్నారు. 9000 పై చిలుకు ఓట్లున్న ఈ గ్రామంలో 75 శాతం పోలింగ్ జరిగిన 3000 ఓట్లు సంపాదించిన వాళ్లు గెలుపు వాకిట్లో అడుగుపెడతారని వారు అంచనా వేస్తున్నారు. అయితే ఈ ఓట్ల కోసమే సదరు అభ్యర్థులు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఇదే పరిస్థితి చాలా గ్రామాల్లోనూ కనిపిస్తున్నప్పటికిని అభ్యర్థుల వ్యూహాలకు అందనిస్థాయిలో ఓటర్లు ఉన్నట్లు కనిపిస్తుంది. ఏ అభ్యర్థి వచ్చినా వారి పక్షాన్నే ఉంటూ ఉంటున్నట్టు వారి వెంటే తిరుగుతూ ప్రచారం లో పాల్గొంటున్నారు. ఎవరు వెళ్లిన తమ మద్దతు మీకేనంటూ చెబుతున్న ఓటరు వారి మనసు లో ఏముందో అంతు పట్టని పరిస్థితి. ఈ సారి ఎన్నికలకు గతంలో లాగ కాకుండా సమయం తక్కువగా ఉండటంతో అభ్యర్థులు ఎప్పటికప్పుడు ప్రచార వ్యూహాలను మార్చుకుంటున్నారు. ఏ గ్రామంలోను అభ్యర్థుల వెంట ఏ అధినేత లు వున్నారో ఎవరికీ ప్రచారం చేస్తారో తెలియని పరిస్థితి. కొన్ని గ్రామాల్లో ఒకే పార్టీ నుండి ఇద్దరేసి అభ్యర్థులు పోటీ లో ఉండటం తో ఆయా పార్టీ ల కార్యకర్తలు ఎటు తేల్చుకోలేకపోతున్నారు.

### ఉపసంహారణలు అయితే గాని

అయితే ప్రస్తుత ఎన్నికల పరిస్థితి ఈ నెల 9 న జరిగే నామినేషన్ ల ఉపసంహరణ పూర్తి అయితే గాని ఒక స్పష్టత వచ్చే అవకాశం కనిపించడం లేదు. దీనికి సంబందించి చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఎవరు పోటీ లో ఉంటారన్నది తొమ్మిది తరువాతే స్పష్టం అవుతుంది. గతం లో జరిగిన ఎన్నికలకు ఈ సారి జరిగే ఎన్నికలకు తేడా స్పష్టంగా కనిపిస్తుందని, ప్రచారమంతా చాప కింద నీరులా సాగుతుందని స్పష్టమవుతుంది. నామినేషన్ లు అట్టహాసంగా వేసిన అభ్యర్థులు ప్రస్తుతం కుల సంఘాల వారిగా మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. విందుల పర్వం ఇంకా ప్రారంభం కాకున్నప్పటికిని తొమ్మిది తరువాత జోరు అందుతుందని తెలుస్తుంది. పార్టీ లు కూడ తమ సత్తా చాటుకునేందుకు ప్రయత్నం చేస్తున్నపటికీని ఓటరు ఎవరికీ పట్టం కడుతారన్నది ఇంకా అంతు చిక్కని పరిస్థితి. ఏది ఏమైనా గ్రామాలల్లో మాత్రం ఎన్నికల వేడి రోజు రోజుకి రాజుకుంటోంది.

## ప్రజా ఆదరణతో

# దూసుకుపోతున్న తోట అశోక్



**రామారెడ్డి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామ పంచాయతీ 10 వ వార్డు మెంబర్ గా ప్రత్యర్థులకు సవాల్‌గా మారుతున్న ప్రచారం వార్డు అభివృద్ధికి హామీలు తోట అశోక్ ప్రచారానికి అనూహ్య స్పందన రోజు రోజుకు లభిస్తున్న ప్రజాదరణ, ప్రచారానికి వస్తున్న స్పందన గెలుపు విషయంలో కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.తోట అశోక్ ఇంటింటికీ తిరిగి చేస్తున్న ప్రచారంలో ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటున్నారు. ఇచ్చిన హామీలకు ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది.ప్రధానంగా వార్డులోని ప్రధాన సమస్య, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ప్రస్తుత ప్రచార సరళి, వివిధ వర్గాల నుంచి వస్తున్న మద్దతును బట్టి తోట అశోక్ స్పష్టమైన ప్రత్యర్థి అభ్యర్థులు కూడా ప్రచారం చేస్తున్నప్పటికీ,తోట అశోక్ గెలుపు వార్డు అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.10 వ వార్డు అభ్యర్థి తోట అశోక్ వార్డు ప్రజలకు మీ యొక్క అమూల్యమైన ఓటర్ నమోదు పత్రంలో మొదటి స్థానంలో ఉన్న గౌను గుర్తుకు ఓటు వేసి 10 వ గెలిపించాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా శిరస్సు వంచి వేడుకుంటున్నారని పేర్కొన్నారు.


# భక్తులతో కిటకిటలాడిన మల్లికార్జున స్వామి ఆలయం

**బోధన్ డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం రాణాకలాన్ గ్రామ శివారులోని గుట్టల మధ్య వెలసిన మల్లిఖార్జున స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ది చెందినదని,ఈ ఆలయం ఎంతో మహిమాన్వితమైనదని పూజారి బలరాం అన్నారు.ప్రతి సంవత్సరం మార్గశిర మాసంలో వచ్చే అమావాస్య మొదలుకొని అదే మాసంలో వచ్చే చివరి అమావాస్య వరకు గొల్ల కుర్మా కులస్థులు మల్లన్న దేవుడికి సట్టి పండుగ నిర్వహించి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా స్వామి వారికి నైవేద్యం,బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేయడానికి భక్తులు అధిక



సంఖ్యలో తరలి వచ్చారని తెలిపారు.అనంతరం అటవీ ప్రాంతమైన ఆలయ ప్రాంగణంలో కుటుంబ సభ్యులతో కలిసి వనభోజనాలు నిర్వహించి వారి మొక్కులు తీర్చుకుంటారని ఈ విధంగా చేస్తే పంటలు సమృద్ధిగా పండి పిల్ల పాపలతో,సుఖ శాంతులతో, ఆయురారగ్యాలతో ఉంటారని భక్తులకు అపారమైన నమ్మకం అని అన్నారు.సట్టి వారాలలో వేల సంఖ్యలో తరలివచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రోడ్డు మార్గం లేక మరియు నీటి కొరత, విద్యుత్ వంటి సమస్యలతో భక్తులు నానా తంటాలు పడుతున్నారని అన్నారు.ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోని సమస్యలను పరిష్కరించి ఆలయ అభివృద్ధికి కృషి చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని కోరారు.



## బ్లూమింగ్ మైండ్స్ నవోదయ సైనిక్ కోచింగ్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం

**బాన్సువాడ ఆర్.సి., డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)**

బాన్సువాడ పట్టణంలో 2026%-%27 విద్యాసంవత్సరానికి సంబంధించి ఈ నెల 13న జరగనున్న నవోదయ ప్రవేశ పరీక్ష సందర్భంగా విద్యార్థుల్లో పరీక్షలపై అవగాహన పెంపుదల కోసం బ్లూమింగ్ మైండ్స్ నవోదయ %ండ% సైనిక్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక మాక్ టెస్ట్ నిర్వహించారు.పరీక్షలంటే భయం లేకుండా, ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ప్రశ్నాపత్రాన్ని ఎదుర్కొనేలా విద్యార్థులకు మార్గదర్శకత్వం అందిస్తూ, నవోదయ ప్రవేశ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించే పద్ధతులను ఉపాధ్యాయులు వివరించారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నరు. మాక్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కోచింగ్ సెంటర్ వారు ప్రత్యేక బహుమతులు అందజేశారు.అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బ్లూమింగ్ మైండ్స్ నవోదయ %ండ% సైనిక్ కోచింగ్ సెంటర్ నిర్వహించిన అవగాహన కార్యక్రమం, మాక్ టెస్ట్



నిర్వహణపై హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

### అభ్యర్థి కోలకాని ప్రసాద్

**రామారెడ్డి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం రెడ్డి పేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీ కోలకాని ప్రసాద్ లేడీస్ పర్స్ గుర్తు కేటాయించడం జరిగింది. మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేయడానికి ఒక్క అవకాశం కల్పించండి. గ్రామంలో చేయబోయే ముఖ్యమైన పనులు అందరికీ అన్ని విధాలుగా కులమత బేధాలు లేకుండా స్వచ్ఛందంగా సేవ చేయడానికి మీ ముందుకు వచ్చిన మీ అభ్యర్థి ని ఆశీర్వదించండి.పారదర్శక పాలన గ్రామం ముందుకు వెళ్లడానికి కృషి చేస్తాను,గ్రామ సభలను ప్రతి నెలా నిర్వహించడం.అన్ని అభివృద్ధి పనుల ఖర్చులను గ్రామ ప్రజల ముందు స్పష్టంగా ప్రకటించడం,అవినీతి లేని స్వచ్ఛమైన పాలన,శుద్ధమైన నీటి సదుపాయం,ప్రతి ఇంటికి 24/7 తాగునీటి సప్లై అందించే దిశగా కొత్త బోర్లు, పైపులైన్ మరమ్మత్తులు,నీటి ట్యాంకు శు భ్రతపై ప్రత్యేక దృష్టి,గ్రామ రోడ్ల అభివృద్ధి, ప్రధాన రోడ్లను సిసి రోడ్లుగా అప్‌గ్రేడ్ చేయడం

వీధివీధికి రోడ్, డ్రైనేజ్ సిస్టమ్ పూర్తి చేయడం,

కాల్వలు,చిన్న చిన్న మరమ్మత్తు,విద్య యువత కు ఉపాధి కల్పన,ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరుకు నిరంతర కృషి,పాఠశాలల్లో బెంచ్‌లు, ఫ్యాన్‌లు, డిజిటల్ క్లాస్‌రూమ్ ఏర్పాటు, పదవ తరగతి,ఇంటర్ విద్యార్థులకు ఫ్రీ స్టడీ మెటీరియల్,మహిళల అభివృద్ధి, స్వయం సహాయక సంఘాలు బలోపేతం చేయడం,మహిళల కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు,స్వయం సహాయక సమూహాలకు వడ్డీలేని రుణాలు పొందడానికి సహకారం,ఆడపిల్లల కోసం భద్రతా చర్యలు,రైతుల సంక్షేమం,గ్రామంలో రైతు వేదిక నిర్మాణానికి కృషి,రైతులకు రైతు భరోసా, పీఎం కిసాన్ లాంటి సంక్షేమ పథకాలను రైతులకు అందించే దిశలో రుణాలపై పూర్తి సహాయం కాల్వలు, చెరువుల మరమ్మత్తు సాగునీరు లభ్యత పెంపు,ఎరువులు, విత్తనాల సరఫరా సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ, రైతుల కొరకు సహకార సంఘం నుండి గోదాం ఏర్పాటు చేసి నిరంతరం ఎరువులు లభ్యమయ్యే విధంగా సులభతరం చేయడం,ఆరోగ్యం, శుభ్రత ప్రతి వారానికి ఆరోగ్య శిబిరాలు,చెత్త సేకరణ వ్యవస్థను బలోపేతం



గ్రామంలో డిజిటల్ హెల్త్ ఐడి కార్డ్‌లకు సహాయం

యువతకు ఉద్యోగ అవకాశాలు జాబ్ మేళాలు ఏర్పాటు కంప్యూటర్ ట్రైనింగ్, టెక్నికల్ కోర్సులకు ఉచిత గైడెన్స్

క్రీడా సామగ్రి, ప్లేగ్రౌండ్ విస్తరణ,పెద్దల సంక్షేమం

వృద్ధులకు నెల నెలా ఆరోగ్య పరీక్ష వృద్ధులకు గ్రామంలో అక్కడక్కడ విశ్రాంతి భవనాలను నిర్మించడం,పెన్షన్లకు పూర్తి సహకారం,సమస్యలు మీ సమస్యలే నా సమస్యలుగా భావించి తక్షణమే సమస్యను పరిష్కరిస్తాను,సామాజిక సేవ,1 రూపాయికే దహన సంస్కారాలు,పేద కుటుంబాలకు అత్యవసర సహాయం,గ్రామంలోని పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలకు విలువనిచ్చి అన్నివర్గాల పండగలకు, గ్రామ దేవతలకు పూర్తిత బాధ్యత వహిస్తా,మీ ఆశీర్వాదం తో మీలో ఒకడిగా ప్రజాసేవ చేయడానికి మీ ముందుకు వచ్చిన మీ యొక్క అభ్యర్థి కోలకాని ప్రసాద్ కు మీ అమూల్యమైన ఓటు లేడీ పర్సు గుర్తుకు వేసి ఆశీర్వదించి గ్రామాభివృద్ధికి కృషి చేయడానికి ముందుంటానని కోరుతున్నా.ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే గ్రామ ప్రగతి చక్రం చూపిస్తాను.

## 10వ వార్డులో అశోక్‌కు పెరుగుతున్న మద్దతు

**రామారెడ్డి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)**

ప్రజా స్పందనతో దూసుకుపోతున్న తోట అశోక్ ప్రత్యర్థులకు సవాల్‌గా మారుతున్న ప్రచారం వార్డు అభివృద్ధికి హామీలు తోట అశోక్ ప్రచారానికి అనూహ్య స్పందన మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో 10వ వార్డు అభ్యర్థి తోట అశోక్ ప్రచారం ప్రదర్శిస్తున్నారు. రోజురోజుకు ప్రజల నుండి లభిస్తున్న ప్రజాదరణ, ప్రచారానికి వస్తున్న స్పందన చూసి తోట అశోక్ గెలుపు ఖాయమని మద్దతుదారులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.తోట అశోక్ ఇంటింటికీ తిరిగి చేస్తున్న ప్రచారంలో ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటున్నారు. ఇచ్చిన హామీలకు ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది.ప్రధానంగా వార్డులోని ప్రధాన సమస్య, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ప్రస్తుత ప్రచార సరళి, వివిధ వర్గాల నుంచి వస్తున్న మద్దతును బట్టి తోట అశోక్ స్పష్టమైన ఆధిక్యంతో గెలుపొందే అవకాశాలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.ప్రత్యర్థి అభ్యర్థులు కూడా ప్రచారం చేస్తున్నప్పటికీ,తోట అశోక్ గెలుపు వార్డు అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం 10 వ వార్డు అభ్యర్థి తోట అశోక్ వార్డు ప్రజలకు మీ యొక్క అమూల్యమైన ఓటర్ నమోదు పత్రంలో మొదటి స్థానంలో ఉన్న గౌను గుర్తుకు ఓటు వేసి 10 వ వార్డు మెంబెర్ గా గెలిపించాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా శిరస్సు వంచి వేడుకుంటున్నారని పేర్కొన్నారు.



## ప్రచారంలో దూసుకుపోతున్న లింగాపురం శంకర్



**రామారెడ్డి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లిగ్రామ పంచాయతీ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకున్న నేపథ్యంలో, సర్పంచ్ అభ్యర్థి లింగాపురం శంకర్ ప్రచారంలో వాడివేడిగా దూసుకుపోతున్నారు. గ్రామస్తులలో మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు.గ్రామస్తుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ఇంటింటికీ తిరుగుతూ, తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకుంటూ ముందుకు సాగుతున్నారు.గ్రామాభివృద్ధే తన లక్ష్యమని, గతంలో పెండింగ్‌లో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని లగ్యాల మహిపాల్ హామీ ఇస్తున్నారు. మాటతీరు, ప్రజలతో మమేకమయ్యే తీరు యువతతో పాటు వృద్ధులను కూడా ఆకర్షిస్తోంది. దీంతో, ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో అనూహ్య స్పందనతో భారీ బంపర్ మెజార్టీతో సర్పంచ్ గా ఎన్నికయ్యే అవకాశం ఉందని గ్రామస్తుల విశ్వసనీయ సమాచారం.

## తలసేమియా కరపత్రాలను ఆవిష్కరించిన గంజి రాజమౌళి గుప్తా

### - మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తాం



**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 7. (ప్రజాజ్యోతి)**

హైదరాబాదు లోని ముషీరాబాద్ 2026 ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా సోమవారం తలసేమియా అవగాహనకు సంబంధించిన కరపత్రాలను ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్,ప్రముఖ సమాజ సేవకులు గంజి రాజమౌళి గుప్తా ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా గంజి రాజమౌళి గుప్తా మాట్లాడుతూ 2026వ సంవత్సరంలో ఐవిఎఫ్ తెలంగాణ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం సంయుక్త ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు మెగా రక్తదానాలను మరిన్ని నిర్వహిస్తామని అంతేకాకుండా తలసేమియా వ్యాధి రాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని దీనిపైన రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. తల సేమియా చిన్నారుల కోసం నిరంతరమైన రక్తదాన కార్యక్రమాల నిర్వహిస్తూ వేలాదిమంది చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్న ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, ఐవిఎఫ్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు వందనపు శైలేష్ గుప్తా,ఐవిఎఫ్ లీగల్ సెల్ చైర్మన్ కోటగిరి శ్రీధర్ లు పాల్గొనడం జరిగింది.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగం

**రామారెడ్డి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు ఆదివారం ఎన్నికల కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ బాక్స్ లో వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# గ్రామ అభివృద్ధి కోసం ఒక్కసారి గెలిపించండి

### మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య
### సర్పంచ్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ ఎంబీఏ

రామారెడ్డి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి ప్రవీణ్ కు మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల గుర్తు సీరియల్ నెంబర్ 5 లేడీస్ పర్స్ గుర్తు కేటాయించడం జరిగింది.కావున ప్రజలందరూ యువ నాయకుడిని ఆశీర్వదించి పెద్ద మనసుతో దీవించి సర్పంచ్ గా మీ యొక్క అమూల్యమైన ఓటును వేసి గ్రామాభివృద్ధికి చేయడానికి ముందుకు వచ్చిన బండి ప్రవీణ్ ను అధిక మెజార్టీతో గెలిపించలని, అభివృద్ధికి అహర్నిశలు తోడ్పడే విధంగా కృషి చేసేందుకు శాయశక్తుల, కృషి చేసేందుకు తన వంతు బాధ్యతగా ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రచారాన్ని ముమ్మరంగా ప్రజలకు తమ గుర్తులు తెలియజేసేందుకు భారీ ఎత్తున ర్యాలీగా ఇంటింటికి ప్రచారాన్ని కొనసాగిస్తూ అభివృద్ధికి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ అక్క చెల్లెలు అన్న తమ్ముళ్లు అనే తేడా లేకుండా ముఖ్యంగా కులమతాలకు అతీతంగా గ్రామాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో గ్రామాభివృద్ధికి తోడ్పడతానని ప్రచారంలో తెలపడం జరిగింది. అదేవిధంగా గ్రామ



సమస్యలకు హెల్ప్ లైన్, ప్రతి వార్డులో ఫిర్యాదు బాక్స్ తో పాటు ప్రతి 15 రోజులకు ఒకసారి వాటిని పరిశీలించడం సమస్యను తక్షణమే అక్కడికక్కడే పరిశీలించే దిశగా సర్వత్ర కృషి చేస్తానని, అధికారం కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసం ముందుకొచ్చిన యువకుడిగా హక్కున చేర్చుకొని ఆదరించి మీ అమూల్యమైన ఓటు లేడీస్ పర్సు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని కోరారు.

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్నే గెలిపించండి

### సర్పంచ్ అభ్యర్థి తాటిపాముల బాలరాజ్ గౌడ్ పిలుపు

రాజంపేట డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)



పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తాటిపాముల బాలరాజ్ గౌడ్ ప్రజలను అభ్యర్థిస్తూ, రేవంత్ రెడ్డి సర్కారు అమలు చేస్తున్న పథకాలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను ని తెలిపారు. పొందుర్తి గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ఆయన, ప్రభుత్వం తీసుకొస్తున్న ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు వంటి పథకాలు ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రజా పాలన కొనసాగడానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని బాలరాజ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులందరూ ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించి, ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చిహ్నమైన టూత్‌పేస్ట్ గుర్తుకు ఓటు వేసి తాను భారీ మెజార్టీతో గెలవడానికి సహకరించాలని గ్రామస్తులను ఆయన కోరారు. గత ఐదు సంవత్సరాలు ఎంపీటీసీగా గ్రామానికి చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని, నాపై ఉన్న విశ్వాసంతో ఈ ఎన్నికల్లో కూడా విజయాన్ని అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని, అదే దిశగా తన సేవలను కొనసాగిస్తానని బాలరాజ్ గౌడ్ తెలిపారు. పారదర్శక పాలన, గ్రామ పురోగతికి కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడం అత్యవసరమని తెలిపారు.

# రాజంపేట అభివృద్ధి యువత చేతుల్లోనే"

### సరికొత్త మార్పుకు ఓటేస్తే చరిత్ర సృష్టిస్తామని సర్పంచ్ అభ్యర్థి అనిల్ పటేల్

రాజంపేట, డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి)

స్థానిక సంస్థల ఎన్నికల వేడి రాజంపేటలో గరిష్ట స్థాయికి చేరుకుంది. సర్పంచ్ అభ్యర్థుల పోటీలో యువత మద్దతు, ప్రజాదరణ పరంగా రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడు మెత్తల అనిల్ పటేల్ ముందంజలో ఉన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన గ్రామ భవిష్యత్తు, యువత పాత్ర, అభివృద్ధి ప్రణాళికలపై విస్తృతంగా మాట్లాడారు. "యువత మేల్కొంటే%ా% గ్రామం ముందుకు సాగుతుంది" ు పటేల్ యువతే గ్రామ అభివృద్ధికి దిశానిర్దేశం చేయగల శక్తి అని అనిల్ పటేల్ అన్నారు."రాజంపేట అభివృద్ధి యువత చేతుల్లోనే ఉంది. సరైన నాయకత్వం, పరిపాలన, సంకల్పం" అని స్పష్టం చేశారు. గత పది సంవత్సరాల పాలనపై విమర్శ "గ్రామం ఒక అడుగు ముందుకు వేయాల్సినప్పుడు ఐదు అడుగులు వెనక్కి వెళ్లింది. అభివృద్ధి పేరిట చెప్పుకునే ఒక్క పని లేదు" అని పటేల్ అన్నారు.

**గ్రామంలోని ప్రధాన సమస్యలను ఆయన వెల్లడించారు:**

- ఆధునిక గ్రంథాలయం లేకపోవడం
- మురికి కాలువల సమస్యలు
- మంచినీటి కొరత
- వీధి దీపాల లేమితో రాత్రివేళ ప్రమాదాలు
- పురాతన ఆలయాల నిర్లక్ష్యం
-కాలువల్లో నిల్వ నీరు వల్ల వ్యాధుల విస్తృతి

"ఒక రోజు జల్సా కాదు%ా% ఐదు సంవత్సరాల అభివృద్ధిని ఆలోచించండి "డబ్బులకు ఓటు అమ్ముకుంటే గ్రామ అభివృద్ధి జీరో. గత పది సంవత్సరాల పరిస్థితి అదే. ఈసారి కూడా అదే చేస్తే గ్రామ భవిష్యత్తు మరో పది సంవత్సరాలు వెనకబడిపోతుంది" అని హితవు పలికారు.



"ఓటు అంటే ప్రాణం లాంటిది%ా% మీ భవిష్యత్తు అమ్ముకోవద్దు" అని స్పష్టం చేశారు. అభివృద్ధి ప్రణాళికలు ప్రజలకు వివరించిన పటేల్ తాను గెలిస్తే రాజంపేటను మోడల్ విలేజ్‌గా మార్చే ప్రణాళికలను వివరించారు.

**పటేల్ హామీలు:**

- ఆధునిక గ్రంథాలయం, విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్
- కాలువల పునర్నిర్మాణం
- ఇంటింటికీ శుద్ధి చేసిన మంచినీరు
- గ్రామవ్యాప్తంగా ఎల్ ఈ డి వీధి దీపాలు
- పురాతన ఆలయాల అభివృద్ధి
- అర్హులందరికీ పెన్షన్లు, ఇంటింటికే సేవలు

"గ్రామ సమస్యలు పరిష్కరించాలంటే సరైన వ్యక్తినే ఎన్నుకోండి "మీతో ఉన్న, గ్రామం కోసం పనిచేసే నాయకుడినే గెలిపించాలి. నాకొకసారి అవకాశం ఇవ్వండిరాజంపేట ఎలా మారుతుందో మీరే చూస్తారు" అని ధైర్యంగా ప్రకటించారు. రాజంపేటలో ఎన్నికల పోటీ వేడి సర్పంచ్ అభ్యర్థిగా అనిల్ పటేల్‌కు ప్రజలు, యువత మద్దతు రోజురోజుకూ పెరుగుతుండగా, ఇతర అభ్యర్థులు కూడా వ్యూహాలను మార్చుకుంటున్నారు.

ఈసారి ఎన్నికలు రాజంపేటలో భారీ మార్పుకు వేదిక కానున్నాయా? అనిల్ పటేల్ భారీ మెజార్టీతో గెలుస్తారా? చివరగా ప్రజలే నిర్ణయం తీసుకోనున్నారు.

## యువతకు అవకాశం కల్పించండి

### కత్తెర గుర్తు అభ్యర్థి ధోకీ లచ్చయ్య



రామారెడ్డి డిసెంబర్ 07(ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండలం ఇసన్నపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దోకి లచ్చయ్య ప్రచారంలో భాగంగా ముమ్మరంగా గ్రామంలో భారీ ఎత్తున మహిళలతో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు అన్ని రంగాలలో, సంక్షేమ పథకాలలో గాని ఉపాధి, విద్య, ఉద్యోగ, క్రీడలు, సంబంధించిన వాటికి ప్రాధాన్యతనిస్తూ పుట్టిన ఊరుకు సేవ చేయడానికి అదృష్టాన్ని కలిగించాలని కోరుతూ ప్రతి ఒక్కరికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని మీయొక్క నిండు మనసుతో దీవించి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని మీయొక్క అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు వేయాలని భారీ ఎత్తున మహిళలు, యువత, యువకులు, ప్రచారంలో పాల్గొన్నారు.



# ఆరేపల్లిలో ప్రచార జోరు

### ఉంగరం గుర్తుతో దూసుకెళ్తున్న అంకం సుజాత

రాజంపేట డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి)

రాజంపేట మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. ఉంగరం గుర్తుతో బరిలో ఉన్న అభ్యర్థి అంకం సుజాత ప్రచారంలో వేగం పెంచి, ఇంటింటికీ చేరుతూ ఓటర్ల మన్ననలు పొందుతున్నారు. మహిళలు, యువత, వృద్ధులు సహా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఆమెతో కలిసి ప్రచారంలో పాల్గొంటున్నారు. అభ్యర్థి సుజాత తన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, గ్రామాభివృద్ధికి తీసుకురాబోయే పథకాలు, చేయదలచిన పనులు గురించి వివరించారు. గతంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆరేపల్లి గ్రామానికి ఎన్నో నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేయించిన విషయాన్ని గుర్తుచేస్తూ, అదే నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీ తనను సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేసిందని సుజాత తెలిపారు. గ్రామంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో జరిగిన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తాగునీటి పనులు వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తుంచుకోవాలని, మరోసారి అవకాశం ఇస్తే ఆ పనులను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తానని ఆమె తెలిపారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో ఉంగరం గుర్తు గెలుపు ఖాయమని పార్టీ నాయకులు నమ్ముతున్నారు. ఆరేపల్లిలో అంకం సుజాత ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటుండటంతో ఎన్నికల హోరు మరింత రసవత్తరంగా మారింది.



# బీజేపీ బలపరిచిన 9వ వార్డు అభ్యర్థి బక్కోల పద్మ విజయం ఖాయమే

**రాజంపేట డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి ఊపు పెరిగింది. ఈ క్రమంలో 9వ వార్డులో బీజేపీ బలపరిచిన అభ్యర్థి బక్కోల పద్మ, బాల్ నర్స్ ప్రచారం ప్రజల్లో విశేష స్పందన పొందుతోంది. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికై స్పష్టమైన హామీలు ఇస్తూ పద్మ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ, ప్రచారానికి లభిస్తున్న భారీ స్పందన చూసి పద్మ గెలుపు ఖాయమని వార్డు సభ్యులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి ప్రధాన సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరిస్తానని ఆమె హామీ ఇవ్వడం ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతోంది. ప్రత్యర్థులు కూడా ప్రచారంలో ఉన్నప్పటికీ, బక్కోల పద్మకి వివిధ వర్గాల నుంచి వస్తున్న మద్దతు మరింతగా పెరుగుతుండటంతో 9వ వార్డులో ఆమె ఆధిక్యం స్పష్టంగా కనిపిస్తున్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా 9వ వార్డు అభ్యర్థి బక్కోల పద్మ, "మీ ఓటర్ నమోదు పత్రంలో రెండో స్థానంలో ఉన్న గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి, నన్ను 9వ వార్డు సభ్యురాలిగా గెలిపించాలని ప్రతి



ఒక్కరినీ పేరుపేరునా శిరస్సు వంచి వేడుకుంటున్నాను" అని ప్రజలను కోరారు.

# ఏకగ్రీవమైన పంచాయితీల్లో ఉపసర్పంచ్ ఎన్నిక



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్07( ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలో ఏకగ్రీవమైన గ్రామపంచాయితీలల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం ఆయా గ్రామా పంచాయితీలల్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించారు.మండలంలో అక్కంపల్లి,వెంకంపల్లి,మాసానిపల్లి,పల్లెబొగుడ తండా,అచ్చాయిపల్లి గ్రామాల్లో ఉపసర్పంచ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.దింతో సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులకు రిటర్నింగ్ అధికారులు నియామకపత్రాలను అందజేశారు.

**ఉపసర్పంచ్ గా ఎన్నికైన అభ్యర్థులు**

అక్కంపల్లి ఉపసర్పంచ్ గా శ్రీనివాస్ కొత్తపేట,వెంకంపల్లి -ఆకిడి హన్మంత్ రెడ్డి ,అచ్చయిపల్లి- కట్ట శ్రీనివాస్,పల్లెబొగుడ తండా-ధనావత్ వనిత,మాసానిపల్లి-గంగరబోయిన దుర్గవ్వ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# సిరికొండలో చలి బోనాల సందడి





**నిజాంబాద్ రూరల్: డిసెంబర్, 8 (ప్రజా జ్యోతి)**

పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు బోయ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణసిరికొండ మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయం ఆదివారం అత్యంత భక్తిరసమయం గా మారింది. చలి బోనాల సందర్భంగా మహిళలు, పురుషులు, పిల్లలుతేడా లేకుండా భక్తులు చేరుకుని ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నిండా జానపద వాద్యాల నృత్య నాదాలు మార్మోగాయి. రంగురంగుల బోనాలతో భక్తులు పోచమ్మ తల్లి వద్ద మొక్కులు చెల్లించుకున్నారు.బోయ వారి ఆధ్వర్యంలో సంప్రదాయ ఘనత

స్థానిక బోయ వర్గ పెద్దలు చలి బోనాల కార్యక్రమాన్ని సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు.ఉత్సవం ప్రారంభమయ్యే ముందు ప్రత్యేక పూజలు, గ్రామ పరిరక్షక దేవత అయిన పోచమ్మకు నైవేద్యాలు అందించారు.కార్యక్రమాన్ని పర్యవేక్షించిన బోయ పెద్దలు మాట్లాడుతూ.. "సట్టి కి సలీ బోనాలు తేస్తే ఊరు%-%వాడ పిల్లా%-%జెల్లా గొడ్డు గోదా అందరూ బాగుండాలి. గ్రామం ఆరోగ్యంగా ఉండాలి, ఇళ్లలో ఆనందం వెల్లివిరియాలి" అని తెలియజేశారు.వారి మాటలు వినగానే భక్తులు "పోచమ్మ తల్లి తల్లీ" అంటూ జైకొట్టారు.

**అందాల అల్లికగా బోనాలు**

వేకువజామునే మహిళలు బొట్ల బొట్లతో పసుపు నిండిన బోనాలను అలంకరించి పోచమ్మ తల్లి దర్శనానికి వచ్చారు. సంప్రదాయ డప్పుల శబ్ధంతో, బొనాల ఊరేగింపుతో ఆలయ ప్రాంగణం అట్టహాసంగా మారింది. గ్రామం మొత్తం ఉత్సవ వాతావరణంతో కదిలిపోయింది.గ్రామ సమగ్ర శ్రేయస్సు కోరి మొక్కులుసిరికొండలో చలి బోనాలు గ్రామ సమగ్ర శ్రేయస్సు కోసం చేసే ప్రత్యేక సంప్రదాయం. ఈ ఏడాది కూడా భక్తులు కుటుంబ సుఖశాంతి, పిల్లల క్షేమం, పంటలు బాగా పండాలని తల్లిని కోరుతూ బోనాలు సమర్పించారు.

## ఎన్నికలలో ఖర్చు ఎలా చేయాలి?

### అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎంపీడీవో లక్ష్మారెడ్డి



ధర్పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు గా పోటీ చేస్తున్న అభ్యర్థులు అందరికీ ఎన్నికల ఖర్చుల నిర్వహణ మరియు ప్రచార ప్రక్రియ పైన రైతు వేదిక వద్ద మధ్యాహ్నం 3:00 గంటలకు అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి ఎంపీడీవో లక్ష్మారెడ్డి తో ఎం పీ ఓ రాజేష్, ఎస్సై కళ్యాణి పాల్గొని అభ్యర్థులకు ప్రచారం ఇతరత్రా విషయాలు ఏవి ఉన్న పోలీస్ స్టేషన్లో పర్మిషన్ లేకుండా నిర్వహిస్తే కేసులు తప్పవు అని ఎస్ఐ కళ్యాణి తెలిపారు

# కేతావత్ శోభను సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచ్ తండా ప్రజలు

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 8 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని సర్పంచ్ తండా గతంలో కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇది రెండవసారి సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్, వార్డు మెంబర్లకి ఒక్కొక్క నామినేషన్ పడడంతో వీరిని ఎలక్షన్ అధికారి ఏకగ్రీవంగా సర్పంచ్ అభ్యర్థిగా కేతావత్ శోభ (జీవన్) నాయక్ ని ఎలక్షన్ ఆఫీసర్ వేజెందర్ రెడ్డి ప్రొసీడింగ్ కాపీ అందించి ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శోభ జీవన్ నాయక్ మాట్లాడుతూ..

"నా మీద నమ్మకం ఉంచి, ఇంత గౌరవమైన బాధ్యతను గ్రామ ప్రథమ పౌరురాలిగా అప్పగించినందుకు మా గ్రామ పంచాయతీ ప్రజలకు, తండా నాయకులకు, కారోబార్లకు, పెద్దమనుషులకు, వార్డ్ మెంబర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు.మన సర్పంచ్ గ్రామ పంచాయతీని జిల్లాలో ఒక ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని, ఏ విధమైన కల్మషం లేకుండా స్వచ్ఛంగా, నిబద్ధతతో పరిపాలన అందిస్తానని భరోసా ఇస్తున్నాను.

ఆదివారం ప్రమాణ స్వీకారం చేయడం నాకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను." అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్గా భాదవత్ గెని (రాంచందర్) పాలకవర్గ సభ్యులుగా మలవత్ మోహన్, భూక్యా కవిత, మేగావత్ రావుజీ, సభవత్ భోజ్యా, మాలవత్ సుశీల ప్రమాణ స్వీకారం చేశారు.



ఈ కార్యక్రమంలో తండా నాయకులులింభా నాయక్, బదావత్ రాజేందర్ నాయక్, మేగావత్ దావుజీ తదితరులు పాల్గొని అభినందనల తెలిపారు




## సంతాప సభ నిర్వహించిన దళిత నాయకులు

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) డిసెంబర్.7**

ఇందల్వాయి గ్రామంలోదళిత నాయకుడు కమ్మరి గంగాధర్ సామాజిక సేవలు అమోఘంజిల్లా దళిత నాయకుడు కమ్మరి గంగాధర్ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు అమోఘమని దళిత సంఘం జిల్లా నాయకులు గైక్వాడ్ భీమ్ రావు, ఎడ్ల రాము, కేప్పల్లి రవి అన్నారు. ఆదివారం ఇందాల్ వాయ్ గ్రామంలో ఘనంగా నిర్వహించిన కమ్మరి గంగాధర్ సంతాపసభ లో వారు మాట్లాడినారు. గంగాధర్ మరణం దళితజాతికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రేలా రేలా రే రేలా గోదావరి కళాబృందం సభ్యులు గోదావరి, సంగీత, నరేష్, గౌతం, గంగాధర్, రాజేందర్ లు ఆలపించిన గేయాలు సభికులను ఉత్తేజ పరిచాయి. కార్యక్రమంలో ఇందాల్ వాయ్ మాజీ సర్పంచ్ పాశం నర్సింలు, బీ ఎస్ పీ నాయకులు ఎడ్ల రాము, ముత్తెన్న, గంగాధర్ సతీమణి సఫాయి కర్మచారి ఆందోళన్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర ప్రతినిధి కమ్మరి సరస్వతి, దళిత నాయకులు గాదె సురేష్, శంకర్ , గంగరాజం తదితరులు పాల్గొన్నారు



# పంచాయితీ ఎన్నికలు ఆశ్చర్యకర వింతలు

డా.పోలం సైదులు



రామారెడ్డి డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)

పల్లెలలో డిసెంబర్ 11,13,17 న జరుగు పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రచార హడావిడి జోరందుకున్నది.మొదటి విడుత ప్రాంతాలలో గుర్తులు కేటాయించడంతో ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికలను గమనిస్తే ఎన్నో ఆశ్చర్యకర వింతలు చోటుచేసుకున్నాయి.

**మొదటగా ఏకగ్రీవం..!**

అభివృద్ధికి సూచిక.అంటే గ్రామంలోని ప్రజలందరూ పార్టీలకతీతంగా అభివృద్ధిని కాంక్షించే నిస్వార్థపరుడిని ఎన్నుకోవడం ద్వారా డబ్బు వృధాగా ఖర్చుగాకపోగా ప్రభుత్వం సైతం గ్రామాభివృద్ధికై అదనంగా కొంతడబ్బు కేటాయించడం జరుగుతుంది.కానీ ఈ దఫా ఎన్నికలలో బహిరంగంగా చాలా గ్రామాలలో ఏకగ్రీవంపేరుతో కోట్లకుపడగెత్తి వేలంపాట పాడి గుడులకు లేదా వివిధ కార్యాలనిమిత్తం కేటాయించాలని సర్పంచ్ గా ఎన్నికగావడం ఈ ప్రజాస్వామికవిధానంలో దేనికి నాందియే అర్థంగానీ పరిస్థితి.కోట్లకుకోట్లు ఖర్చుపెట్టి ఇలా ఎన్నికై ఉచితంగా సేవచేయడానికి వారేమన్నా మహాత్ములా ? ఒకవేళ నిజంగానే సేవాదృక్పథం కలిగిఉంటే గ్రామాలలో అభివృద్ధి పనులు చేయడానికి సర్పంచ్ కానవసరంలేదు.ముందుగానే

**ఒక పోరుడిగా..!**

గ్రామానికి సేవలందించి ప్రజల మన్ననలుపొందితే వారే సర్పంచ్ గా ఆశీర్వదిస్తారు.కానీ బహిరంగంగా ఇలా వేలంపాట పాడి ఎన్నుకోవడాన్నీ ప్రభుత్వం తేలికగా తీసుకోవడం కూడా సరైనదికాదు.

**రిజర్వేషన్ పుణ్యమా..!**

ఎవరెవరికో అనుకోకుండా అవకాశాలు రావడం,ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ కారణంగా నాయకులు వారి భార్యలను ఎన్నికలబరిలో నిలబెట్టడం,ఎప్పుడు బయటికిరాని వారుకూడా భర్తచాటుభార్యల ప్రచారంలో పాల్గొని కేవలం సంతకాలకే పరిమితం కావడంగమనించవచ్చు.పంచాయతీ ఎన్నికలలో రాజకీయపార్టీల గుర్తులు లేకపోయినా ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులే ఎన్నికలబరిలో నిల్చోవడం జరుగుతుంది.కానీ ఇక్కడ సర్పంచ్ మరియు వార్డు సభ్యులుగా పోటీచేసే అభ్యర్థులు అప్పటికప్పుడు అక్కడి

**సమీకరణాలదృష్ట్యా..!**

ఒకే కుటుంబంలోని వ్యక్తులను అన్న దమ్ములను,అన్నచెల్లెలను, అక్కచెల్లెలను,తల్లికొడుకులను,తల్లికూతురులను, అత్తకోడలను ఇరుపార్టీలు అభ్యర్థులుగా ఎంచుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సంతోషకరమైన విషయమేమిటంటే గతంతో పోలిస్తే ఈసారి ఎన్నికలలో ఉన్నత చదువులు చదివిన యువత,విద్య, వైద్య, సాంకేతికరంగాలలో ఉద్యోగవిధులు నిర్వహిస్తున్న మేధావివర్గం లక్షల జీతాలను వదులుకొని, తమ గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ ఎన్నికలబరిలో నిల్చోవడం శుభపరిణామంగా చెప్పవచ్చు.ఇంకా కొన్నిచోట్లగొడవలు,హత్యలు,ఆత్మహత్యలు జరగడాన్ని వివిధ మాధ్యమాల ద్వారా చూడవచ్చు.కానీ ఈ పద్ధతి మారాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

**ఎన్నికలలో రాజకీయపార్టీల..!**

మేనిఫెస్టో మరియు సామాజికమాధ్యమాల పాత్ర గతంలో అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కువగా కనిపించేది. కానీ ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలలో వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, యూట్యూబ్ లలో హామీలతో కూడిన మేనిఫెస్టో,ప్రచారకార్యక్రమాలు పలువురిని ఒకింత ఆశ్చర్యాలకు గురిచేస్తున్నాయని చెప్పవచ్చు.సాధారణంగా సామాజికమాధ్యమాలలో వైరలవుతున్న అభ్యర్థుల మేనిఫెస్టోలలో కొన్నింటిని చూస్తే..కూతురు పుడితే పదివేలు మరియు ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు ఐదువేలు ఇస్తామంటూ కొందరు,అమ్మాయిల పెళ్ళిలకు పట్టువస్త్రాలతో తాళిబొట్టు,పదివేల నూటపదహారు రూపాయల నగదు సహాయం చేస్తామంటూ ఇంకొందరు,ఐదు సంవత్సరాలు ఉచితంగా కటింగ్,వైఫై సేవలు కల్పిస్తామని మరికొందరు ఇలా ఎన్నోరకాల హామీలను బాండ్ పేపర్లలో ద్వారా గ్రామప్రజలకివ్వడం మరియు కవిత్వాలు వ్రాసే కవులుగా మారడం, ఓటరు విలువను తెలియజేసే సందేశాలను పెట్టడం, తమ అభ్యర్థుల ఫోటోలకు పాటలనుపెట్టి తమ నైపుణ్యంతో పెట్టే వీడియోలు వివిధ సామాజికమాధ్యమాలలో..!

దర్శనమివ్వడం ఒక్కేత్తయితే వివిధ నగరాలకు,పట్టణాలకు వలస వెళ్ళిన కుటుంబాలకు రవాణా ఛార్జీలతోపాటు ఓటుకు వెయ్యికిపైగా పలకడం గమనార్హం.ఇదిలా ఉంటే గ్రామాలలో ఓటర్లను ఆకర్షించడానికి పలురకాల ప్రణాళికలు రచిస్తూ అమలుపరచడం.ఎన్నికలవరకు యువత సాయంత్రం అయ్యిందంటే చాలు మద్యంమత్తులో గెలుపోటముల గురించి చర్చలు పెట్టడం గమనించవచ్చు.ఇలా ఎన్నో వింతలు, విశేషాలు తారసపడిన ఈ అతి తక్కువ సమయంలో ఓటుహక్కు అనే బ్రహ్మాస్త్రాన్ని ఉపయోగించి నాయకులిచ్చే తాయిలాలను ఆశించకుండా గ్రామాభివృద్ధికి పాటుపడుతూ నిస్వార్థసేవ అందించేవారిని ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ఇక గ్రామంలో

**ఎన్నికలవరకు మద్యం..!**

ఏరులై పారనుంది.ఎన్నో ప్రోత్సాహక బహుమతులు (చీరలు,మిక్సీలు,కుక్కర్లు,ఫోన్లు,డబ్బులు) ఆశ జూపి, ఓటును లాకెళ్ళాలని చూస్తుంటారు.ఒక్కసారి వీటిని ఆశిస్తే మరో ఐదేళ్లు ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయి,అభివృద్ధినీ నోచుకోలేని పరిస్థితి నెలకొంటది కావున తస్మాత్ జాగ్ర

## మీకు తెలుసా ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల్లో ప్రచారం చేస్తే వేటే ?

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 8 (ప్రజా జ్యోతి)

మీకు తెలుసా ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల్లో ప్రచారం చేస్తే వేటే? ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ జాగ్రత్తగా ఉండాల్సిందే. ఉపాధి హామీ పథకం ఉద్యోగులు, విద్య, వైద్యం, ఆరోగ్యశాఖ, ఐకెపి, ఆరోగ్యశ్రీ, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, సిఆర్పిలు, ఆర్పీలు, ప్రభుత్వ శాఖల్లో ఒప్పందం పద్ధతిన పనిచేసే ఉద్యోగులకు ఎన్నికల నియమాలు వర్తిస్తుంది. వీరందరూ ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండాలనేది ఈసీ నిబంధన. ప్రభుత్వ కార్యాలయాలు, పథకాల్లో సేవలందిస్తున్న పొరుగు సేవల అధికారులు, ఉద్యోగులకు సైతం వర్తిస్తుంది. వీరు ఓటు హక్కును సాధారణ ఓటర్ మాదిరిగా వినియోగించుకోవచ్చు. అయితే సాదరణ ప్రజానీకం మాదిరిగా ఏ పార్టీ అభ్యర్థికి అనుకూలంగా ప్రచారం చేయొద్దు. నచ్చిన వ్యక్తికి ఓటు వేసుకోవచ్చు. ఎలాంటి సభలు సమావేశాల్లో పాల్గొనకూడదు. సభలు, సమావేశాలు, విందు, వినోదాల్లో పాల్గొంటే వేట్ పడుతుంది.

## వాసవి క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ గా భాశెట్టి నాగేశ్వర్




బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 7

ఆదివారం రోజున అరవపల్లి పురుషోత్తం కళ్యాణమండపం, నిజామాబాద్ లో జరిగిన అంతర్జాతీయ వాసవి క్లబ్ జిల్లా %10కొూ% యొక్క 2026 సంవత్సరానికి గాను నూతన కార్య వర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా వైస్ గవర్నర్ గా బాశెట్టి నాగేశ్వర్ మరియు ప్రాంతీయ కార్యదర్శి మోటూరి శ్రీకాంత్ మరియు జోన్ చైర్మన్ గా తొడుపునూరి నాగభూషణం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది

ఇట్టి కార్యక్రమంలో జాతీయ వాసవి క్లబ్ కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ మరియు జిల్లా గవర్నర్ నరాల శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు, ఇందులో బీబీపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బ యాదగిరి, వాసవి మాజీ డిప్యూటీ గవర్నర్ విశ్వప్రసాద్, తాటిపల్లి రమేష్, కోశాధికారి రెడ్డి శెట్టి నాగభూషణం, సభ్యులు సంగునూరు చంద్రశేఖర్, బాశెట్టి వెంకటేశం, నీల బైరయ్య, గాంధారి సిద్దిరాములు పాల్గొన్నారు.

## ఆర్మీజవాన్ కి సన్మానం...

నాగిరెడ్డిపేట్,డిసెంబర్07( ప్రజాజ్యోతి):

నాగిరెడ్డిపేట్ మండలంలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన బంద విక్రమ్ ఆర్మీకి ఎంపికై.. శిక్షణ పూర్తి చేసుకొని గ్రామానికి వచ్చిన సందర్భంగా అక్కంపల్లి గ్రామపంచాయితీకి నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామస్థులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని యువత విక్రమ్ ని స్పూర్తిగా తీసుకొని దేశానికి సేవ చేసేందుకు ముందుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అక్కంపల్లి గ్రామ సర్పంచ్ వెంకాగౌడ్ తో పాటు పాలకవర్గ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి అంతం, అభివృద్దే నా లక్ష్యం -సర్పంచ్ అభ్యర్థి రోహిత్ గౌడ్

ఇందల్వాయి డిసెంబర్/ 7 (ప్రజా జ్యోతి న్యూస్)

ఇందల్వాయి మండలంలోని డోన్కల్ గ్రామానికి చెందిన రోహిత్ గౌడ్ సన్నాఫ్ రాజా గౌడ్ ఇంటింటి ప్రచారంలో గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా రోహిత్ గౌడ్ నామినేషన్ 14-12-2025 నాడు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నిక ఉన్నందు. నన్ను మీతోటి సహోదరునిగా ఆశీర్వదిస్తారని నా యొక్క ఆశ

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డోన్కల్ గ్రామపంచాయతీని నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తన విజయం వ్యక్తిగత గెలుపు కాదని,అభివృద్ధికి ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తానని తెలిపారు. డోన్కల్ గ్రామపంచాయతీ ని ప్రధానంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతానని చెప్పారు. అన్ని కాలనీలలో మౌళిక సౌకర్యాల కల్పన, పరిసరాల శుభ్రత,కాలువల విస్తరణ, రోడ్ మరమ్మతులు, ముంపు నివారణ చర్యలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని అన్నారు. ప్రజలే తన బలం అని నమ్ముతున్నానని, వారి నమ్మకమే విజయం దిశగా నడిపిస్తుందని రోహిత్ గౌడ్ ఆశాబావాన్ని వ్యక్తపరిచారు. ఎవరి ఒత్తిడులూ, ఎలాంటి రాజకీయ స్వార్థాలూ లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గ్రామాభివృద్ధి, ప్రజలకు నిస్వార్థ సేవ



అందించడమే తన లక్ష్యమని పునరుద్ఘటించారు. ఈ నా వెనుక గ్రామ ప్రజలే నాకు అండగా నిలిచి నన్ను ముందుకు తీసుకెళ్తారని నన్ను ఆశీర్వదిస్తారని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను

# కురుక్షేత్రంలో జెండా ఎగర వేసే దిశగా : గొల్ల అరుణ

- నేతలు మారిన రాతమారని గ్రామం
- మారుమూల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుటకై
- విద్యా, ఉపాధి అవకాశాల పెంపుకై కృషి
- రైతును రాజుగా చూడాలన్న తపనతో
- శాశ్వత రోడ్లు - వీధి దీపాలు



భిక్కనూరు డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)

తరతరాల రాజకీయ ప్రస్థానం ఉన్న గ్రామమైనప్పటికీ, అభివృద్ధికి నోచుకోకుండా మారుమూల గ్రామంగా మిగిలిపోవడం మనసును కలచి వేస్తోందని, పూర్తి వ్యవసాయ ఆధారిత గ్రామంగా సస్యశ్యామలమైనప్పటికీ, విద్యా,ఉపాధి అవకాశాలలో ఇక్కడో చిట్టచివరన ఉంది. అని కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన గొల్ల అరుణ కత్తెర గుర్తుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా అన్నది.

విద్యా, ఉపాధి అవకాశాలు

గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ను పెంచి నాణ్యమైన విద్యతో పాటు, పాఠశాలలో అన్ని సదుపాయాలను అందిస్తాను అంది. పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి మూడు విద్యుత్ స్తంభాల తొలగింపునకు చర్యలు తీసుకుంటానని, అదేవిధంగా యువత ఉపాధి అవకాశాల కొరకు మండలంలోని పరిశ్రమలలో 75% ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చొరవ తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చింది.

రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ

గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా గొల్ల అరుణ ఓటర్లతో గ్రామంలో శాశ్వత సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి,డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, దోమల నివారణ కొరకై ప్రతివారం మందు పిచికారి చేయిస్తానని, ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపింది.

తాగునీటి సమస్య విద్యుత్ దీపాలు

గ్రామంలో తాగు తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని, గ్రామంలో వీధి వీధికి విద్యుత్ దీపాలు పెట్టిస్తానని, గ్రామ మధ్యలో ఐమాక్స్ లైట్లు, కంచర్ల నుండి పెద్ద మల్లారెడ్డి వరకు వీధి దీపాలు వేయిస్తానని,గ్రామంలో అవసరం ఉన్న ప్రతి చోట సీసీ కెమెరాల ఏర్పాటు, గ్రామం నుండి బైపాస్ రోడ్డు కి వీధి దీపాలు వేయిస్తానని,తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నల్లాలేని వారికి నల్ల కనెక్షన్లు ఇప్పిస్తానని తెలిపింది. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లతో తాను చేసే అభివృద్ధి కార్యక్రమాలను గురించి గ్రామస్తులతో పైన చెప్పిన అభివృద్ధి పనులన్నింటినీ చేయడానికి ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేటకై నేను ముందుంటానని, గ్రామంలోని ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, నిష్పక్షపాతమైన రీతిలో ప్రజా పాలన కొనసాగిస్తానని ఆమె తెలిపారు

# వినూత్న రీతిలో అభివృద్ధి: పోలు మహేందర్

- యువతలో స్ఫూర్తి నింపడానికై బరిలో
- వార్డుల అభివృద్ధితోనే గ్రామ అభివృద్ధి
- పదవ వార్డులోని అన్ని సమస్యలకై కృషి

**భిక్కనూరు, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన పోలు మహేందర్ పదవ వార్డు మెంబర్ గా స్టూలు గుర్తుతో ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో, యువతను ఆకట్టుకునే దిశగా ప్రచారాన్ని సాగిస్తూ, వార్డు సభ్యుల సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వార్డు సభ్యుల ఆశీర్వాదంతో ఎన్నికల బరిలో దూసుకుపోతున్నాడు.

సమస్య - అభివృద్ధి

గ్రామంలోని పదవ వార్డులో ప్రధానమైన సమస్యలు ఉన్నాయి.

1. తాగునీటి సమస్య
2. డ్రైనేజీ సమస్య
3. వీధి దీపాల సమస్య



గెలుపు తదనంతరం పై సమస్యలన్నింటిపైన గ్రామ సర్పంచి దృష్టికి తీసుకెళ్లి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ముఖ్యంగా ఆడపడుచులకు తాగునీటి సమస్య లేకుండా చేస్తానని, వార్డులో సీసీ కెమెరా ఏర్పాటు చేస్తానని, పదవ వార్డులో అర్హులైన వారికి పింఛన్లు వచ్చేలాగా చొరవ తీసుకుంటానని ప్రచారంలో భాగంగా వార్డు సభ్యులతో తెలిపాడు.

# సమస్యలపై పోరులో సాధకుడిగా బాలగోని రాజగౌడ్

- గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి
- గ్రామా అభివృద్ధికి పెద్దపీట
- పేద మధ్యతరగతి వారిపై ప్రత్యేక దృష్టి

**భిక్కనూరు, డిసెంబర్ 7( ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామా సొసైటీ చైర్మన్గా అందరికీ సుపరిచితుడైన అయినా బాలగోని రాజా గౌడ్ కత్తెర గుర్తుతో గ్రామ అభివృద్ధికి పట్టం కట్టే దిశగా సర్పంచ్ ఆభ్యర్థి రేసులో ముందంజలో ఉన్నాడు.

**అభివృద్ధి కార్యక్రమాలు**

గ్రామస్తులంతా ఐకమత్యంతో ఆశీర్వదిస్తే సర్పంచిగా గెలిచి, రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే, గ్రామ అభివృద్ధిలో తన ప్రత్యేకతను చాటుకుంటానని తెలిపాడు. ముఖ్యంగా చాలా ఏళ్లుగా కన్నా కళ మినీ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి విద్యార్థుల అభివృద్ధికి పాటుపడతానని, తాగు, సాగునీటి సమస్యల పై శాశ్వత పరిష్కారం చూపుతానని, వీధి దీపాల పునరుద్ధీకరణతో పాటు, చెరువు కట్ట పైన విద్యుత్ దీపాల కాంతులు వెలిగిస్తానని, స్మశాన వాటికకు శాశ్వత రోడ్డు వేయిస్తానని,డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా మారుస్తానని, ప్రచారంలో భాగంగా గ్రామస్తుల అందరికీ ఇంటింటి ప్రచారంలో ఓటర్లకు హామీ ఇస్తూ వారి ఆశీర్వాదాలతో దూసుకుపోతున్నాడు.



# ఇస్రోజీవాడిలో చిందం మల్లేష్ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన



**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిందం మల్లేష్ ఎన్నికల ప్రచారానికి గ్రామస్తుల నుంచి భారీ స్థాయిలో స్పందన లభిస్తోంది. ఇంటింటి ప్రచారంలో భాగంగా మల్లేష్ గ్రామంలో పర్యటించగా, ప్రజలు ఆయనను హర్షాతిరేకాలతో ఆహ్వానించారు.

గ్రామాభివృద్ధి, స్వచ్ఛత, తాగునీటి సదుపాయాలు, రహదారి మరమ్మతులు, విద్యుత్ సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలను ముఖ్య ఎజెండాగా తీసుకుని పనిచేస్తానని మల్లేష్ ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పరిష్కారం కోరుతున్న సమస్యలను వింటూ, తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.తమ గ్రామం అభివృద్ధి పథంలో నడవాలంటే నమ్మకం ఉన్న నాయకత్వం అవసరం అని, ఆ నమ్మకం చిందం మల్లేష్పైనే ఉందని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. మహిళలు, యువత, వయోవృద్ధులు పెద్ద సంఖ్యలో ఆయన ప్రచార కార్యక్రమాలలో పాల్గొనడం విశేషం.ఇస్రోజీవాడిలో జరుగుతున్న ఈ ఎన్నికల్లో మల్లేష్ విజయం ఖాయం అంటూ మద్దతుదారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు


# నేరల్ తండాలో ఏకగ్రీవ ఎన్నికల హర్షం



**గాంధారి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని నేరల్ తండా గ్రామంలో ఆదివారం రోజు సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికైన ప్రతినిధులపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ బస్సి రవీందర్, ఉప సర్పంచ్ రాథోడ్ నెహ్రూ, వార్డు సభ్యులు భార్ధవాల్ మోతిలాల్, గబ్బర్ సింగ్, జవార్, భార్ధవాల్ చందు, ఇందల్, మంజ శాంత, బస్సి సరిత, బస్సి సీత, భార్ధవాల్ శాంత లకు స్థానిక నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి సన్మానం చేశారు.సన్మానం చేసిన వారిలో మాజీ ఉప సర్పంచ్ బస్సి నర్సింగ్, మంజ జవర్ సింగ్, జీవన్ సెట్, రాథోడ్ సుభాష్, ధారవత్ రవీందర్, బంత్య, మంజ మోతిలాల్, సూరత్ రాం, శ్రీనివాస్, శ్రీను తదితరులు ప్రముఖులు. గ్రామ ప్రజలు కూడా కార్యక్రమంలో పాల్గొని కొత్త నాయకత్వానికి మద్దతు ప్రకటించారు.స్థానిక పెద్దలు మాట్లాడుతూ

“గ్రామ అభివృద్ధి దిశగా ఇది కొత్త ఆరంభం. ఏకగ్రీవ ఎన్నికలు ప్రజల ఐక్యతకు నిదర్శనం. కొత్త నాయకులు గ్రామ ప్రగతికి కృషి చేయాలని ఆశిస్తున్నాం” అని అభిప్రాయపడ్డారు.అంతట గ్రామ అభివృద్ధి పథంలో ముందడుగు వేయబోతున్న సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ప్రజలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# సర్పంచిగా ఒక్క అవకాశం ఇవ్వండి



దాగ్గారి స్వామి గెలుపు కోసం యువత, మహిళల మద్దతు



**రాజంపేట డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి తొలిసారిగా బరిలో నిలుస్తున్న దాగ్గారి స్వామికి గ్రామ యువత, మహిళల నుండి విశేషమైన మద్దతు లభిస్తోంది. గ్రామంలోనే నివాసం ఉండి, ప్రతి సమస్యపై నిరంతరం పోరాడుతూ ప్రజల్లోకి వెళ్లే నాయకుడిగా గుర్తింపు పొందిన స్వామిని భారీ మెజార్టీతో గెలిపించి గ్రామాభివృద్ధి సాధిద్దామని ప్రజలు సంకల్పం వ్యక్తం చేస్తున్నారు. ప్రచారంలో పాల్గొన్న నాయకులు, మహిళలు మాట్లాడుతూ ,

అవినీతి రహిత పాలన, పారదర్శక నిధుల వినియోగం, ప్రతి కార్యక్రమాన్ని గ్రామ సభ ద్వారా అమలు చేయాలనే స్వామి నిబద్ధత గ్రామానికి కొత్త దిశను చూపుతుందని తెలిపారు. దగ్గరి స్వామి మాట్లాడుతూ ,

"మీ అమూల్యమైన ఓటును టీవీ రిమోట్ గుర్తుకు వేసి నన్ను గెలిపించండి. రాజంపేట అభివృద్ధి కోసం 20 హామీలు చేస్తున్నాను%ొ% ఒక్క అవకాశం ఇచ్చి చూడండి , అభివృద్ధి అంటే ఏంటో నేను చూపిస్తా" అని అన్నారు. అతను ప్రకటించిన ప్రధాన అభివృద్ధి హామీలు ఇవి :

-గ్రామ ప్రవేశంలో స్వాగత తోరణం ఏర్పాటు
-పురాతన కట్టడాలు, దేవాలయాల అభివృద్ధి
- నిరుద్యోగం నిర్మూలనకు ప్రతి సంవత్సరం 100 మందికి ఉపాధి
- పంచాయతీలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు , ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం
- అన్ని సౌకర్యాలతో ఆధునిక గ్రంథాలయ భవనం
-రైతు బజార్ ఏర్పాటు
- నాలుగు శాశ్వత అంగన్వాడి భవనాల నిర్మాణం
- గ్రామంలో కొత్త సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం
- అర్హులైన వృద్ధులు, మహిళలకు పెన్షన్ అందేలా చర్యలు
-గ్రామ భద్రత కోసం ప్రధాన చౌరస్తాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు
- ఊర చెరువు కట్ట అలుగు మరమ్మత్తులు
- మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి
- ప్రతి వీధిలో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు
- ప్రతి మూడు నెలలకు మెడికల్ క్యాంపులు
- వైకుంఠ రథం ఏర్పాటు
- ప్రతి ఇంటికి శుభ్రమైన త్రాగునీరు %-% అవసరమైన చోట కొత్త బోర్లు
- ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక వసతుల కల్పన
- అసంపూర్తిగా ఉన్న క్రీడా ప్రాంగణం, పార్కును పూర్తి చేసి అందుబాటులోకి తేనడం , యువత కోసం ఓపెన్ జిమ్, బాక్స్ క్రికెట్, వాలీబాల్ కోర్టుల ఏర్పాటు

గ్రామ ప్రజలు, ముఖ్యంగా యువత మరియు మహిళలు మాట్లాడుతూ , "ప్రతి సమస్యకు స్వామి గారు తోడుగా నిలిచారు. ఇప్పుడు అభివృద్ధి కోసం మన నాయకుడిని భారీ మెజార్టీతో గెలిపించి ముందుకు తీసుకెళ్దాం" అని నిర్ణయం వ్యక్తం చేశారు.

# గొల్లడి తాండ, మేడిపల్లి గ్రామాల్లో ఏకగ్రీవ ఎన్నికల సంబరాలు



**గాంధారి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గొల్లడి తాండ గ్రామపంచాయతీలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులకు రిటర్నింగ్ అధికారి అంబయ్య అధికార పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సవిత గణేష్, ఉపసర్పంచ్ భారత్య బస్సి, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.అదేవిధంగా గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామపంచాయతీలో కూడా సర్పంచ్ పిట్ల రోజా సుధాకర్, ఉపసర్పంచ్ బస్సి చందా, వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని సమష్టిగా ముందుకు సాగుతామని కొత్తగా ఎన్నికైన నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ, అజీమ్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్త నాయకులను శాలువాలతో, పూలదండలతో ఘనంగా సన్మానం చేశారు. గ్రామాల్లో ఐక్యత, అభివృద్ధి సంకల్పం స్పష్టంగా వ్యక్తమైంది.

### మీ కష్టాన్ని నా భుజాన వేసుకుంటా: పెంటల లావణ్య

- మహిళా సాధికారతకై కృషి
- మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు
- ప్రజా సమస్యలపై పోరాటమే నా లక్ష్యం
- ఆలోచించి ఓటేయండి మంచి నాయకుడిని ఎన్నుకోండి



**భిక్కనూరు, డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన పెంటల లావణ్య ఫుట్ బాల్ గుర్తుతో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంది

**రోడ్లు – వీధి దీపాలు**

కంచర్ల గ్రామానికి ఎంతో రాజకీయ ప్రస్థానం ఉన్నప్పటికీ, అభివృద్ధికి ఇంకా నోచుకోలేదని రోడ్డు రవాణా వ్యవస్థ తో పాటు రోడ్డు వెడల్పుగా చేస్తానని,వీధి దీపాల పునరుద్ధరణకు కృషి చేస్తానని ఆమె తెలిపింది. కంచర్ల నుండి చల్మెడకు వెళ్లే దారిని పునరుద్ధరీకరిణిస్తానని, గుంతలు ఉన్న రోడ్లకు మరమ్మత్తులు చేయిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చింది.

**మహిళా అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి**

ప్రస్తుతం గ్రామంలోని మహిళలంతా కూడా బీడీ కార్మికులు ఎక్కువగా ఉన్నందున, ప్రస్తుతం పరిస్థితిలో దృష్ట్యా బీడీ కార్మికులకు సరిపడ పని దినాలు లేనందున వారి అభివృద్ధి కొరకై ప్రత్యేక దృష్టి సారించి కుటీర పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపింది. అదే విధంగా గ్రామంలో పరిశుభ్రతతో పాటు, ఆరోగ్యవంతమైన సమాజ ఏర్పాటుకై కృషి చేస్తానని, మౌలిక సదుపాయాలు అన్నిటినీ కల్పిస్తానని, గ్రామ సమస్యను తన సమస్యగా తీసుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడతానని ఓటర్లతో ముచ్చటించింది.

# ధర్పల్లిలో అయ్యప్ప మహా పడిపూజ



గాన కోకిల రమణ గురుస్వామి ఆధ్వర్యంలో



ధర్పల్లి అయ్యప్ప గుడి నిర్మాణ స్థలంలో అంగరంగ వైభవంగా ప్రారంభించి ప్రధాన ఆకరణ అయ్యప్ప స్వామికి 108 పదులతో "మహా పడిపూజ" జరిగింది, శ్లోకాలు, భజనలు పాడారు. గణపతి, కుమారస్వామి అయ్యప్ప విగ్రహాలకు అభిషేకాలతో ప్రారంభించి శోభయమానంగా అలంకరించి పడి మెట్లు మెట్టుకో దేవుడిగా నిలబెట్టి పడిపూజ నిర్వహించారు

గాన కోకిల రమణ గురుస్వామి పాత్ర గురుస్వామి ఆధ్వర్యంలో పూజా నిర్వహించబడింది, ఆయన ఆశీర్వచనాలు మరియు ప్రవచనాలు భక్తులకు అందించారు. పూజలు రమణ గురుస్వామి భక్తులను ఈ స్థలం అయ్యప్ప గుడి నిర్మాణ స్థలమే ఎప్పుడు నిర్మిస్తారు ఎంత డబ్బు ఉంది అని అడిగిన నిమిషంలో దాతలు ముందుకు వచ్చి గద్దం తిరుపతి గురు స్వామి ఐదు లక్షలు నల్ల హనుమంతు రెడ్డి 5 లక్షలు ఇస్తామని సభాముఖంగా ప్రకటించడంతో ఇంకా లక్షా రెండు లక్షలు ఇలా ఇచ్చేవారిచ్చే సుమారు 20 లక్షల వరకు జమ కావచ్చని అంటున్నారు ఇంతకుముందు డబ్బులు ఉన్నాయి జమ ఉన్నాయని పుప్పాల సుభాష్ స్వామి తెలిపారు ఈ సంవత్సరంలోనే గుడి నిర్మించాలని రమణ గురుస్వామి అయ్యప్ప భక్తులను ఆదేశించారు

- అన్నదాన సత్రం %-% పూజా తరువాత భక్తులందరికీ అన్నదాన సత్రం ఏర్పాటు చేయబడింది. సుమారు 2,000 మందికి ప్రసాదం వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు

పడిపూజకు సంబంధించిన "కోకిల రమణ గురుస్వామి" రచించిన భజనలు వాయించబడ్డాయి.

- పిల్లల కోసం "అయ్యప్ప కథ"

గురుస్వాములు రాంరెడ్డి గురుస్వామి మనోహర్ రెడ్డి గురుస్వామి తదితరులు పాల్గొన్నారుఈ విధంగా, ధర్పల్లిలో జరిగిన అయ్యప్ప మహా పడిపూజ మరియు అన్నదాన సత్రం భక్తులకు ఆధ్యాత్మిక సంతృప్తిని అందించి, సామూహిక భక్తిని పెంపొందించింది. పూజ జరుగుతున్న సమయంలోనే. ఆ స్థలంలో గుడి నిర్మాణం కొరకు సుమారు 20 లక్షల రూపాయలు ఇస్తామని భక్తులు ప్రకటించారు

# గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా. సుండు కిషన్





**బోధన్ డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి)**

గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించడంలో ముందుంటానని సుండు కిషన్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ధర్మారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుండు కిషన్ ఆదివారం ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల్లో తనకు కత్తెర గుర్తు కేటాయించడంతో ప్రతి ఇంటికి ఒక కత్తెర పంచుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా సర్పంచ్ లేక గ్రామంలో సమస్యలు ఎక్కువయ్యాయని వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని డ్రైనేజీలు మురికితో నిండిపోయాయని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో తాగు నీటి సమస్య ఉందని అన్నారు. గ్రామ ప్రజలు తనకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించి గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా అన్నారు. అలాగే ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామ ప్రజలకు అందేలా కృషి చేస్తామని అన్నారు. తనకు ఓటేసి గెలిపిస్తే గ్రామం అభివృద్ధిలో ముందుండేలా చూస్తామని అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.ఏరుపుల శ్రీనివాస్





**బోధన్ డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ అభ్యర్థి ఏరుపుల శ్రీనివాస్ ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ గా పోటీ చేస్తున్నా తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఎరుపుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులు చేసి వడ్డేపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దుతామని అన్నారు. గ్రామ ప్రజలు యువ నాయకుడైన తనను ఆదరించాలని కోరారు. ప్రజల కోసం పనిచేస్తానని,ఎప్పుడు ఏ సమస్య వచ్చినా, ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానాని అన్నారు. గ్రామంలో రోడ్లు,డ్రైనేజిల నిర్మాణం చేపడుతానని,రెవెన్యూ, ఇరిగేషన్,కరెంట్ సమస్య, తాగు నీటి,సమస్య,పరిష్కరిస్తామని, ప్రజల కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఉంగరం గుర్తుకే ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో యువకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# 35 సవత్సరాలకు కలుసుకున్న క్లాస్మెంట్స్

**ఆర్మూర్,డిసెంబర్ 7(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ మండలం గోవింద్ పేట్ గ్రామం లోని జిల్లా ప్రజా పరిషత్ స్కూల్ లో 1990-1991విద్య సంవత్సరం లో పదవ తరగతి చదువు కొని విడి పోయి తిరిగి 35 సవంత్సరాల తర్వాత గోవర్ధన్ కూతురు పెళ్లి చేసిన సందర్బంగా తనతో పాటు చదువుకున్న క్లాస్మెంట్ లను ఒక్కసారి కలుసుకుందాం అనుకోని విందు ఏర్పాటు చేసాడు కష్టపడి అందరి నంబర్లు సేకరించి ఫోన్ లు చేసి 35 సవంత్సరాల తరువాత కలుసుకోవడానికి అయన చేసిన ప్రయత్నం పలించిందిఆదివారం అందరంఒక్కదాక్కరకుచేరుకొనిపచ్చనిమామూళ్ళకిందమిత్రుడుఏర్పాటుచేసినవిందులోపాల్గోనిఅప్పటిపాతజ్ఞాపకాలనుగుర్తుకుతెచుకుంటూపగలపడినవ్వుకునాంఇలాంటిసమయంకోసంఎదురుచూసాంఅదిఇప్పుడునెరవేరిందిఇకనుండిప్రతి నెల100రూపాయలుపోదువుచేసుకొనిమనంమళ్లీకలుసుకుందాంఅనినిర్ణయం చేసుకున్నాంఇన్నిసంత్సరాలుదూరంగావిడిపోయిఉన్నాంఇప్పుడుఆలాజరగకుండాస్నేహపూర్వకంగాఅందరంకలిసిమెలసిప్రేమానురాగాలతోసంతోషంగాజీవిద్దాంకుటుంబలతోఅందంగాగడుపుదాంఒకరికిఒకరంసహాయసహకారాలుఅందిద్దాంఅనినిర్ణయంచేసుకున్నాంమిత్రుడు ఏర్పాటుచేసినవిందు మాకుఎంతోఆనందాన్నిఇచ్చిందివిందుఏర్పాటుచేసినమిత్రుడుగోవర్ధన్,కుఅందరంకృతజ్ఞతలుతెలపం,పురుషోత్తం నర్సింలు శ్రీనివాస్ రమేశ్ మాణిక్యం అశోక్ గంగాధర్ గోపాల్ రాజారెడ్డి నర్సారెడ్డి రాజన్న చిట్టీ గంగారాం రాజేశ్వర్ గంగకిషన్ అబ్రహం రమణచారి పరమేశ్వర్ పాల్గొన్నారు.



## బిజెపిలో చేరికలు



**భిక్కనూరు,డిసెంబర్ 7 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలంలోని మల్లుపల్లి గ్రామంలో మల్లుస్వామి నాయకత్వంలో, మల్లు పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి జట్టి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో 34 మంది యువత బిజెపిలో చేరడం జరిగింది. బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వారు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, ఉప్పు లక్ష్మీపతి, మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్, గ్రామ అధ్యక్షుడు వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, గడ్డం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్సులోనే ప్రసవం. తల్లి బిడ్డ సురక్షితం.

**బోధన్, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి)**



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంప్ గ్రామానికి చెందిన సిద్దుల మీనా 108 అంబులెన్స్‌లోనే పండంటి బిడ్డకు జన్మనిచ్చిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పురిటి నొప్పులు ఎక్కువగా రావడంతో ఆమె 108కి ఫోన్ చేయగా, రెంజల్‌కు చెందిన అంబులెన్స్ తక్షణమే స్పందించి ప్రసూతిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసింది. అయితే మార్గమధ్యలో జానకంపేట వద్ద నొప్పులు తీవ్రం కావడంతో అంబులెన్స్‌ను పక్కకు నిలిపి సిబ్బంది సురక్షితంగా సుఖప్రసవం చేయించారు. అనంతరం తల్లి-బిడ్డలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా త్వరితగతిన స్పందించి సేవ అందించిన 108 ఎమర్జెన్సీ సిబ్బంది ఈఎంటి సంజీవ్ గౌడ్, పైలట్ నైముద్దీన్ ను గ్రామస్తులు అభినందించారు.

## గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా -కమలాపురం కిరణ్ కుమార్

**బోధన్ డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి)**

పార్టీలకు ఆతీతంగా గ్రామ అభివృద్ధికి అనుక్షణం పాటుపడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి కమలాపురం కిరణ్ కుమార్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ధర్మారం గ్రామంలో ఆదివారం సర్పంచ్ అభ్యర్థి కమలాపురం కిరణ్ కుమార్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా వెనుకబడి ఉన్న గ్రామాన్ని ఎవరు కూడా పట్టించుకున్న పాపన్న పోలేదని అన్నారు. అవకాశం కల్పిస్తే గ్రామ రూపురేఖలు మారుస్తానాని తెలిపారు. సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసేందుకు వీలు కలుగుతుందని అన్నారు. తనకు ఎన్నికల అధికారులు ఉంగరం గుర్తు కేటాయించడం జరిగిందని కావున గ్రామ ప్రజలు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు.



## జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఎసిపి రాజ వెంకట్ రెడ్డి ఎన్నికల భద్రతా పరిశీలన

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 8 (ప్రజా జ్యోతి)
గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను నిజామాబాద్ ఏసీపీ రాజ వెంకట్ రెడ్డి ఆదివారం సందర్శించారు. స్థానిక భద్రతా పరిస్థితులు, సంక్లిష్ట గ్రామాలు, హాట్‌స్పాట్ ప్రాంతాలు వంటి కీలక ప్రాంతాలను ప్రత్యక్షంగా తనిఖీ చేసి సిబ్బందితో సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండటమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన ఏసీపీ రాజ వెంకటరెడ్డి, ప్రతి గ్రామానికి తగిన బందోబస్తు, క్యూ ఆర్ టీలు, పికెటింగ్ విధానం, రౌండ్‌ల ఏర్పాట్లు వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.అధికారులు, సిబ్బంది అందరూ పోలింగ్ ముందు %-% పోలింగ్ రోజు %-% పోలింగ్ తర్వాత తప్పనిసరిగా పాటించవలసిన భద్రతా చర్యలను ఆయన వివరించారు. ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, నిష్పాక్షికంగా, చట్టపరంగా జరగడానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని




ఆదేశించారు.ఎన్నికల సమయంలో తీవ్రంగా పర్యవేక్షించాల్సిన అంశాలుగాఅనుమానాస్పద కదలికలుడబ్బు పంపిణీ, మద్యం సరఫరా,గొడవలకు దారితీసే పరిస్థితులుఎన్నికలను ప్రభావితం చేసే సోషల్ మీడియా పోస్టులు, వంటి వాటిని గుర్తించారు. వీటిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డిచ్పల్లి సీఐ కె. వినోద్, ఎస్సై జి. మహేష్ తో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


## ఇస్రోజీవాడి కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు



కామారెడ్డి రూరల్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి
కామరెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ లు చేరారు గ్రామానికి చెందిన చెట్కూరి ప్రవీణ్ చిందం మల్లేష్ చిందం రవి బుల్లె మధు ఎండి సమీర్లు బి ఆర్ ఎస్ లో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు

## అవినీతి అంతం, అభివృద్దే నా లక్ష్యం -సర్పంచ్ అభ్యర్థి రోహిత్ గౌడ్

ఇందల్వాయి డిసెంబర్/ 7 (ప్రజా జ్యోతి న్యూస్)
ఇందల్వాయి మండలంలోని డోన్కల్ గ్రామానికి చెందిన రోహిత్ గౌడ్ సన్నాఫ్ రాజా గౌడ్ ఇంటింటి ప్రచారంలో గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా రోహిత్ గౌడ్ నామినేషన్ 14-12-2025 నాడు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నిక ఉన్నందు. నన్ను మీతోటి సహోదరునిగా ఆశీర్వదిస్తారని నా యొక్క ఆశ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డోన్కల్ గ్రామపంచాయతీని నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తన విజయం వ్యక్తిగత గెలుపు కాదని,అభివృద్ధికి ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తానని తెలిపారు. డోన్కల్ గ్రామపంచాయతీ ని ప్రధానంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతానని చెప్పారు. అన్ని కాలనీలలో మౌలిక సౌకర్యాల కల్పన, పరిసరాల శుభ్రత,కాలువల విస్తరణ, రోడ్ మరమ్మతులు, ముంపు నివారణ చర్యలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని అన్నారు. ప్రజలే తన బలం అని



నమ్ముతున్నానని, వారి నమ్మకమే విజయం దిశగా నడిపిస్తుందని రోహిత్ గౌడ్ ఆశాబావాన్ని వ్యక్తపరిచారు. ఎవరి ఒత్తిడులూ, ఎలాంటి రాజకీయ స్వార్థాలూ లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గ్రామాభివృద్ధి, ప్రజలకు నిస్వార్ధ సేవ అందించడమే తన లక్ష్యమని పునరుద్ఘటించారు. ఈ నా వెనుక గ్రామ ప్రజలే నాకు అండగా నిలిచి నన్ను ముందుకు తీసుకెళ్తారని నన్ను ఆశీర్వదిస్తారని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా



దోమకొండ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి)
దోమకొండ సర్పంచ్ బరిలో ఉన్న లక్ష్మణ్ ప్రచారంలో వేగంగా ప్రజల మధ్యకి దూసుకుపోతున్నారు ప్రసారంలో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని నోట్ చేసుకుంటూ ఎక్కడెక్కడ ఏం కావాలో అన్నింటిని చేసి అందరికీ అందుబాటులోకి తీసుకు వస్తానని హామీ ఇవ్వడం జరిగింది ప్రచారంలో భాగంగా వృద్ధులతో అదే విధంగా గృహిణులతో మాట్లాడడం జరిగింది స్థానికంగా ఉన్న సమస్యలతో పాటు ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వల్ల యువత ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు
ప్రజలలో విశేష స్పందన లభిస్తుంది అని సర్పంచ్ అభ్యర్థి పున్న లక్ష్మణ్ అన్నారు ప్రజల్లోకి వెళ్తున్న కొద్ది మరిన్ని సమస్యలు తెలుసుకొని వాటిని తీర్చే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు

## ఘనంగా అగ్గిమల్లన్న జాతర



జక్రాన్ పల్లి , డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి )
జక్రాన్ పల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో అగ్గిమల్లన్న జాతర ఆదివారం గ్రామస్తులు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ప్రతి సంవత్సరం రతాన్ని ఆయా కుల సంఘాల సభ్యులు లాగుతారు ఈ సంవత్సరం బోండ్ల ముదిరాజ్ కుల సంఘం సభ్యులు గ్రామం నుండి మల్లన్న రథాన్ని మందిరం వరకు లా గారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## సర్పంచిగా ఒక అవకాశం ఇవ్వండి



కామారెడ్డి రూరల్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి

కామరెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి బారిలో నిలుస్తున్న కొత్త నరసింహులు గ్రామ యువత మహిళలు నుండి విశేషమైన మద్దతు లభిస్తుంది గ్రామంలోని నివాసం ఉండి ప్రతి సమస్య పైన నిరంతరం పోరాడుతూ ప్రజలకు వెళ్లే నాయకుడిగా గుర్తింపు పొందిన కొత్త నరసింహులు గారిని భారీ మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధి సాధిద్దామని ప్రజలు సంకల్పం వ్యక్తం చేస్తున్నారు ప్రచారంలో పాల్గొన్న నాయకులు మహిళలు మాట్లాడుతూ అవినీతి రహిత పాలన పారదర్శక నిధుల వినియోగం ప్రతి కార్యక్రమాన్ని గ్రామసభ ద్వారా అమలు చేయాలని నరసింహులు నిబద్ధత గ్రామానికి కొత్త చూపుతోందని తెలిపారు మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు

## రాజంపేటలో విస్తృత తనిఖీలు

### ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా పోలీసులు చర్యలు

రాజంపేట డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల కేంద్రంలోని ఆదివారం బస్టాండ్ చౌరస్తా వద్ద పోలీసులు శనివారం విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జ్ లక్ష్మయ్య, నేతృత్వంలో కానిస్టేబుల్ రాజేష్,తో కలిసి ఈ పరిశీలనలు చేపట్టారు. వాహనాలు, ద్విచక్ర వాహనాలు, ప్రయాణికుల సంచులు, గుర్తింపు పత్రాలను పోలీసులు పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు, మోడల్ కోడ్ అమలు నేపథ్యంలో ప్రజా రక్షణ మరియు శాంతి భద్రతలను కాపాడడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపడుతున్నామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



## రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ కొడుకు రిషీప్షన్‌లో నాయకులు

ఆర్మూర్ డిసెంబర్ 7(ప్రజాజ్యోతి)
ఆర్మూర్,నిజామాబాద్ నగరంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హంధన్ చిన్న కుమారుడు రిసిప్షన్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవింద్ పెట్ పి ఏ సి ఎస్ చైర్మన్ బంటు మహిపాల్, మాజీ వైస్ ఎంపీపీ,సీనియర్ నాయకులు ఈ గంగాధర్ ,లు పాల్గొని వారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

